# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 07 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 248 పేజీలు 08 వెల : 6/-




## సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

### మధురై మహాసభల్లో ఎన్నిక

### 18మందితో పొలిట్ బ్యూరో, 85 మందితో కేంద్ర కమిటీ

చెన్నై : సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. సిపిఎం మహాసభలు తమిళనాడులోని మదురైలో ఈ నెల 2న ప్రారంభమై 6వ తేదీన ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా70 ఏళ్ల ఎంఏ బేబీని పార్టీ కొత్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 18మందితో కొత్త పొలిట్ బ్యూరో, 85మందితో పార్టీ కేంద్ర కమిటీని కూడా ఎన్నుకున్నారు. అయితే ఈ సారి కేంద్ర కమిటీలో 25శాతం మంంది మహిళలు ఉండడం విశేషం. ప్రధాన కార్యదర్శి పదవికి ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది. తాత్కాలికంగా కారత్ ఆ పదవిని నిర్వహిస్తూ వచ్చారు. మైనారిటీ కమ్యూనిటీ నుంచి సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే. ప్రధాన కార్యదర్శి పదవికి రేసులో సీనియర్ నేతలు అశోక్ ధవలే, బివి రాఘవులు, బృందా కారత్, మహ్మద్ సలీం తదితరులు పేర్లు ఉన్నప్పటికీ బేబీవైపే మొగ్గు చూపారు. ఇక పార్టీలో మరో వర్గం ఆలిండియా కిసాన్ సభ మాత్రం ధవలే పేరును గట్టిగా తెరపైకి తెచ్చినట్లు సమాచారం.

అంచలంచెలుగా ఎదిగిన నేత : ఎంఏ బేబీ కొల్లాం జిల్లా ప్రక్కులాంలో పిఎం అలెగ్జాండర్, లిల్లీ దంపతులకు 1954లో జన్మించారు. బేబీ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఎస్ఎఫ్ఐ(అప్పట్లో కేరళ స్టూడెంట్ ఫెడరేషన్)లో పనిచేశారు.

## కళ్యాణం.. కమనీయం..

### భద్రాచలంలో నేత్రపర్వంగా సీతారాముల పరిణయం



- భక్తజనసంద్రంగా భద్రగిరి మిథిలా స్టేడియం
- 3 మంగళసూత్రాలతో మాంగళ్యధారణ
- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలంలో ఆదివారం సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కల్యాణ క్రతువు మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగింది. పెండ్లి కుమారుడిగా శ్రీరామచంద్రుడు, పెండ్లికుమార్తెగా సీతమ్మ తల్లి ఆశీనులైన మిథిలా నగరం (స్టేడియం) వైకుంఠాన్ని తలపించింది.

### 3 మంగళసూత్రాలతో మాంగళ్యధారణ

సీతమ్మకు కల్యాణం రోజున దేశంలో ఎక్కడైనా రెండు మంగళసూత్రాలు మాత్రమే ధరింపచేస్తారు. కానీ, భద్రాచలంలో మాత్రం మూడు మంగళసూత్రాలు ఉంటాయి. ఒకటి జనకమహారాజు చేయించినది కాగా, రెండోది దశరథమహారాజు చేయించినది. ఇక మూడో ది భక్తరామదాసు సీతమ్మను తన కూతురుగా భావించి చేయించినది.

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

శ్రీరామచంద్రుడు, సీతమ్మకి ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయ మూర్తులు, బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర దంపతులు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలో గుర్తింపు కోసం బండి ఆరాటం

### టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణలో సన్నబియ్యం ఇస్తే.. మరి దేశమంతా ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. సొంత పార్టీలో గుర్తింపు కోసం, పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బండి ఆరాటపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి బండి సంజయ్‌కి కనిపించడం లేదా అని అడిగారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు ఉండటం వల్లే బిసి రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని అన్నారు. హెచ్‌సియూ అంశాన్ని రాజకీయ అవసరాల కోసం మాట్లాడటం సరైంది కాదని స్పష్టం చేశారు. బండి సంజయ్‌కి రోజురోజుకీ అభద్రత భావం పెరిగిపోతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేస్తే.. సహించేది లేదని హెచ్చరించారు.

## సన్‌రైజర్స్ చిత్తు

- హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు
- 4 వికెట్లతో చెలరేగిన మహ్మద్ సిరాజ్
- సన్‌రైజర్స్152/8, టైటాన్స్ 153/3



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

శుభ్‌మన్ గిల్ (61 నాటౌట్, 43 బంతుల్లో 9 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై సమయోచిత ఇన్నింగ్స్‌తో కదం తొక్కిన గిల్ గుజరాత్ టైటాన్స్‌కు అలవోక విజయాన్ని అందించాడు. ఏడు ఫోర్లతో 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన శుభ్‌మన్ గిల్‌కు తోడుగా వాషింగ్టన్ సుందర్ (48, 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), రూథర్‌ఫోర్డ్ (35 నాటౌట్, 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో 16.4 ఓవర్లలోనే 153/3 పరుగులు చేసిన గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునేందుకు సన్‌రైజర్స్ ఏడుగురు బౌలర్లను ప్రయోగించినా.. టైటాన్స్‌ను ఇబ్బంది పెట్టలేదు. మహ్మద్ షమి (2/28), పాట్ కమిన్స్ (1/26) ఆకట్టుకునే ప్రదర్శన చేసినా.. ఇతర బౌలర్లు తేలిపోయారు. పవర్‌ప్లేలో 48/2తో నిలిచిన టైటాన్స్‌ను వాషింగ్టన్ సుందర్, శుభ్‌మన్ గిల్ జోడీ 56 బంతుల్లో 90 పరుగుల భారీ భాగస్వామ్యంతో నిలబెట్టింది. మిడిల్ ఓవర్లలో సుందర్, గిల్ భాగస్వామ్యమే మ్యాచ్‌ను సన్‌రైజర్స్‌కు దూరం చేసింది.

బ్యాటర్లు మళ్లీ విఫలం : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సన్‌రైజర్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు మరోసారి నిరాశపరిచారు. లోకల్‌హీరో, మియాభారు మహ్మద్ సిరాజ్ (4/17) పవర్‌ప్లేలో నిప్పులు చెరిగాడు. ట్రావిశ్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18)లను ట్రాప్ చేసిన సిరాజ్.. సన్‌రైజర్స్ దారుణంగా దెబ్బతీశాడు. పవర్‌ప్లేలో 45/2తో నిలిచిన సన్‌రైజర్స్ మళ్లీ కోలుకోలేదు. ఇషాన్ కిషన్ (17) సైతం ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. ఈ దశలో నితీశ్ కుమార్ రెడ్డి (31), హెన్రిచ్ క్లాసెన్ (27) కీలక భాగస్వామ్యం నిర్మించారు. 39 బంతుల్లో 50 పరుగులతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. స్పిన్నర్ సాయి కిశోర్ (2/24) ఈ ఇద్దరిని సాగనంపి సన్‌రైజర్స్ మళ్లీ కష్టాల్లోకి నెట్టాడు. అనికెత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22 నాటౌట్) మెరుపులతో సన్‌రైజర్స్ 150 ప్లస్ పరుగులు చేయగల్గింది. టైటాన్స్ బౌలర్లలో ప్రసిద్ కృష్ణ (2/25) రెండు వికెట్లతో మెరిశాడు.



## కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు బలంగా వినిపించండి

### భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిబ్యునల్ లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో నేడు సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు.తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి.

## పాంబన్ బ్రిడ్జి ప్రారంభం.. జాతికి అంకితం చేసిన ప్రధాని

### రూ.550 కోట్లతో 2.09 కిలోమీటర్ల పొడవున సముద్రంపై నిర్మాణం



**రామేశ్వరం:** తమిళనాడులోని మండపం నుంచి రామేశ్వరం ద్వీపాన్ని కలిపే పాంబన్ సముద్ర వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రామేశ్వరం-తాంబరం రైలు, ఆ బ్రిడ్జి కింద నుంచి వెళ్లే కోస్ట్‌గార్డ్ నౌకను కూడా ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. కాగా, రూ.550 కోట్లతో 2.09 కిలోమీటర్ల పొడవున సముద్రంపై నిర్మించిన ఈ బ్రిడ్జి దేశంలోనే తొలి వర్టికల్ సీ లిఫ్ట్ వంతెన. రాష్ట్రంలో 8,300 కోట్లకు పైగా ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ తమిళ మాధ్యమంలో వైద్య విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి చెందిన కొంతమంది నేతలు పంపే లేఖలలో వారి సంతకాలు తమిళంలో ఉండని విషయాన్ని గుర్తించినట్టు ఆయన ఎవరి పేరును ప్రస్తావించకుండా పేర్కొన్నారు. కనీసం మీ సంతకాలైనా తమిళంలో పెట్టండని ఆయన కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-04-2025


## శ్రీరాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలి

**దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

టైమ్స్ ఆఫ్ వార్త : ప్రత్యేక ప్రతినిధి



శ్రీరాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, ప్రజాపాలన చేపట్టే ప్రతి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని వారు క్షేమంగా ఉంటే రాష్ట్రం క్షేమము ఉంటుందని రాష్ట్ర దేవా దాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామునికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి అశేషంగా హాజరైన భక్తుల మధ్య కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సురేఖ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు. శ్రీరాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయం

**మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖ దుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, మేడ్చెల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ సినియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శ్రీరామనవమి పండుగ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లోని దేవాలయాలలో కాలనీలలో జరిగిన శ్రీ సీతారాముల మహోత్సవంలో పాల్గొన్న కూకట్‌పల్లి జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్..

## ఘనంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు, వారి నివాసంలో ఘనంగా జరిగాయి .కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రజాసేవలో ముందు ముందు సాగాలని గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించాలని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి ,కుక్కల రమేష్, కుక్కల రాజు, శివ చౌదరి, గోవిందు, అస్లాం, రమణ , మద్దురి రాము, తదితరులు పాల్గొన్నారు..



## హిమోఫియాను నయం చేయలేము.. నివారణ ఒక్కటే మార్గం

**ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు**

**డాక్టర్ నీలి రామచందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హిమోఫిలియా ఒకసారి వచ్చిందంటే మనం చేయగలిగింది ఏమి లేదని, దీనిని నయం చేయలేమని, నివారణ ఒక్కటే మార్గమని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నీలి రామచందర్ సూచించారు. ఆదివారం స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ లో హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో హిమోఫిలియా బాధితులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వారికి ఇన్హిబిటర్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నీలి రామచందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో విజయానంద రావు ఆధ్వర్యంలో తోటి హిమోపిలియా బాధితుల కొరకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. హిమోపిలియా పుట్టుకతో, జన్యు లోపం వల్ల వచ్చే వ్యాధి అని, దీనికి స్క్రీనింగ్, కౌన్సిలింగ్ అవసరమని, ప్రతి ఒక్కరూ నక్షత్రాలు జాతకాలు ఏ విధంగా చూసుకుంటారో అదేవిధంగా ప్రతి ఒక్కరి బ్లడ్ ప్రొఫైల్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన సూచించారు. హిమోఫిలియా ఒకసారి వచ్చిందంటే మనం చేయగలిగింది ఏమి లేదని, దీనిని నయం చేయలేమని, నివారణ ఒక్కటే మార్గమని ఆయన సూచించారు. హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం ముందుకు వచ్చి వారిలో మనోధైర్యాన్ని కల్పించి నిరంతరంగా ఫ్యాక్టర్స్ అందించాలని ఆయన కోరారు. వారి కోసం వసతులు పెంపొందించాలని ఆయన సూచించారు.

### హిమోపిలియా 150 సంవత్సరాల క్రితమే రాజకుమారులకు ఉండేది : డా.రవీంద్రనాథ్ సూరి

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి మాట్లాడుతూ హిమోపిలియా 150 సంవత్సరాల క్రితమే రాజకుమారులకు ఉండేదని, వారు ఎందుకు చనిపోతున్నారో తెలిసేది కాదని, కాల క్రమేన తెలుసుకున్నది ఏమిటంటే వారు హిమాపేలియాతో చనిపోతున్నారని చెప్పారు. హిమోఫిలియా ఎలా వస్తుంది.. ఎలా నివారించాలి అనే అంశాలపై హిమోఫిలియో బాధితులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. హిమోఫిలియోపై పేరెంట్స్ కే కాకుండా టీచర్స్ కూడా అవగాహన ఉండాలని, పిల్లలు స్కూల్లో ఆటలు ఆడేటప్పుడు ఏదైనా దెబ్బలు తగిలితే రక్తస్రావం నివారించడానికి ఏమి చికిత్స చేయాలో వారికి అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. మందులు మాత్రమే హిమోఫీలియా సమస్యను పరిష్కరించవని, సమాజ సహకారం కూడా దీనికి సహకరించాలని ఆయన తెలిపారు. హిమోఫిలియో ను ఒక వ్యాధిగా భావించకుండా భయపడకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు దాసరి విజయనంద రావు అధ్యక్షత వహించగా ఇంటస్ ఫౌండే షన్ ద్వారా హిమో పిలియా బాధితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల విలువైన ఫాక్టర్స్ ని అందించారు. అదేవిధంగా హిమోఫిలియో బాధితులకు ఇన్హిబిటర్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయానంద రావు రాసిన హిమోఫిలియా పై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ఇంటాస్ ఫౌండేషన్ ప్రతినిధి కరుణాకర్, బర్ధిపూర్ పిఎస్సి చైర్మన్ రామకృష్ణ, హిమోపిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ కోశాధికారి మహమ్మద్ ఎజాజ్, జనరల్ సెక్రెటరీ గంగారం, వైస్ ప్రెసిడెంట్ అంబరీష్, హిమోపిలియా బాధితులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## శ్రీ రాముడు ఆదర్శ పురుషుడు ధర్మ స్వరూపుడు..

- అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి మహోత్సవాలు
- శ్రీరామనామస్మరాలతో మార్మోగిన దేవాలయాలు
- శ్రీరాముని జీవిత చరిత్ర దేశ ప్రజలకు స్ఫూర్తి దాయకం కావాలి.
- భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాలోని దేవాలయాల్లో సీతారాముల వారి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీరా ముని ఆలయాలలోనీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవ అద్భుత ఘట్టాన్ని తిలకిచ్చేందుకు వివిధ గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు ఆలయానికి పోటెత్తారు. సకల గుణాభి రాముడు సీత సమేత కోదండ రామచంద్ర స్వామీ జీవితం ప్రపంచానికే ఆదర్శనీయమని కుంభం అనిల్ కుమార్ రెడ్డి టైమ్స్ ఆఫ్ వార్తతో అన్నారు. 14 సంవత్సరాల అరణ్యవాసం, రావణ సంహారం, తదనంతరం శ్రీరామచంద్రుడు అయోధ్యలో పట్టాభిషేకుడైనాడని, ఈ శుభ సంఘటన చైత్ర శుద్ధ నవమి నాడు జరిగిందన్నదేశ ప్రజల విశ్వాసమని, ఈరోజే శ్రీ సీతారాముల కళ్యాణం జరిగిందని రామాయణం అభివర్ణిస్తుందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. శ్రీ సీతారాముల వారి పవిత్ర చరిత్ర రామాయణంలో ఇలా వర్ణించబడ్డదని తెలిపారు. తండ్రి ..కొడుకులు, భార్య.. భర్తలు, అన్నదమ్ములు, యజమాని సేవలు, మిత్రులు, రాజు.. ప్రజలు, భగవంతుడు.. భక్తుడు, వీరందరి మధ్య గల సంబంధం,బాంధవ్యాలను, ప్రవర్తన విధానాలను రామాయణంలో వివరించబడ్డాయని, నేటి యువతరం సీతారాముల వారి జీవితం ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. శ్రీరాముడు ఆదర్శ పురుషుడు, ధర్మస్వరూపుడని, శ్రీరామ నామాన్ని జపిస్తూ ముందుకు సాగాలని కోరారు.

## అంగరంగ వైభవంగా కూకట్ పల్లి రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు

**స్వామి వారికీ పట్టు వస్త్రాలు తలంబ్రాలు, సమర్పించిన**

**ఎమ్మెల్యే కృష్ణారావు దంపతులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శ్రీరామనవమి సందర్భంగా కూకట్పల్లిలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు వారి నివాసం నుంచి రామాలయం కు పాదయాత్ర ద్వారా తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు.. విద్యుత్ దీపాలంకరణలతో రకరకాల పుష్పాలతో రామాలయం దేదీప్యమానంగా అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా మంచి నీరు, మజ్జిగ చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు. దాదాపు 50 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దాదాపు 436 ఏళ్ల చరిత్ర గల ఈ రామాలయాన్ని సొంత నిధులతో గ్రామస్తులు సహకారంతో 2017లో పునర్నిర్మాణం చేపట్టామని హైదరాబాద్ మహానగరంలోనే అతిపెద్ద రామాలయంగా మరియు అతి పురాతన దేవాలయం కూకట్పల్లి రామాలయం నిలిచిందని ఇక్కడ ప్రత్యేకత సీతారామ, భరత శత్రుజ్ఞ సమేతంగా కొలువై ఉన్నారని.. కోరిన కోరికలు తీర్చే ఆ రామయ్యను ప్రతినిత్యం వందల మంది భక్తులు దర్శించుకుంటున్నారని తెలియజేశారు. దేవాలయాలు బాగుంటే ఊరు బాగుంటుందని.. ఊరు బాగుంటే ప్రజలు బాగుంటారని ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ దంపతులు, మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు ఆలయ చైర్మన్ తులసిరావు దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ పాఠశాలలో మాతృ పూజోత్సవ వేడుకలు..

**మాతృమూర్తిని ఎల్లప్పుడూ గౌరవించాలి**

**నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




తల్లికి భూమికి ఉన్నంత ఓర్పు ఉంటుందని పిల్లలు ఎల్లప్పుడూ మాతృమూర్తిని గౌరవించాలని నారాయణ విద్యాసంస్థల ఎజిఎం వేణుగోపాల్ అన్నారు. శనివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్, మాధవరం నగర్ కాలనీలోని నారాయణ పాఠశాల విద్యార్థులు "అమ్మకు వందనం"అనే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి యొక్క మాతృమూర్తులకు పాద పూజ చేసి శాలువాలతో సన్మానం చేసి వివిధ రకాల బహుమతులను ఇచ్చి వారి మాతృమూర్తులను ఆనందోత్సాహులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ అమ్మ తన ఆత్మ శరీరాన్ని పంచి,రక్తాన్ని పాలుగా మార్చి మనకు జన్మనిస్తుంది. మన మౌనాన్ని కూడా అర్థం చేసుకుంటూ, మనకు బాధ కలిగితే విలవిల్లాడుతూ, మన సంతోషంలో తన సంతోషాన్ని వెతుక్కుంటూ, మన కోసం యంత్రాల్లా పని చేసే తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా, ఆర్ ఐ కృష్ణ, డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-04-2025


# శ్రీరామమఠంలో వైభవంగా శ్రీరాముని జన్మోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గల సనాతన శ్రీరామ మఠంలో శ్రీ రాముని జన్మదినోత్సవ వేడుకలను శ్రీ రామ మఠం వంశజులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలో 369 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ రామమఠంలో శ్రీరామ నవమి రోజు జన్మోత్సవం వేడుకలను కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వేడుకల్లో పాల్గొన్న మఠం వంశజులు ప్రత్యేక పూజలు చేసి బాల రాముని ప్రతిమను ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో పడుకోబెట్టి జోల పాటలు పాడి నామకరణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం డోలు, సన్నాయి మేళ,తాళలతో మండల కేంద్రం శివారు లోగల గోవిందుపూర్ హనుమాన్ మందిరానికి వెళ్లి ప్రత్యేక పూజలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న జయరాం మాహారాజ్ మాట్లాడుతూ... సనాతనంగా వస్తున్న ఆచారం ప్రకారం శ్రీ రామ మఠంలో నవమి రోజున శ్రీ





రాముని జన్మోత్సవాలు జరుపుకొని దశమి (సోమవారం)నాడు శ్రీ సీతారాముల కళ్యాణం, సాయంత్రం పట్టాభిషేకం నిర్వహించడం జరుగుతోందని అన్నారు. శ్రీరామ మఠం లో నిర్వహించే శ్రీరామ జన్మోత్సవం అనంతరం సంతానం లేని దంపతులు బాల రాముని ఒళ్ళోకి తీసుకుంటే సంతాన ప్రాప్తి తోపాటు స్వామివారి అనుగ్రహం కలుగుతుందని అన్నారు. శ్రీరామ మఠంలో నేడు నిర్వహించే సీతారామ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. నేడు నిర్వహించే సీతారామ కళ్యాణ మహోత్సవం, పట్టాభిషేకం ఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.శ్రీరామ మఠంలో నిర్వహించిన కార్యక్రమంలో మఠం పీఠాధిపతి జయరామ్ మహారాజ్ తో పాటు మాజీ సర్పంచ్ ఆకుల మాధవి, జడ్పీవైస్ చైర్మన్ రజిత యాదవ్,మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్,తెరాస మండల అధ్యక్షులు శ్రీ రామ్, నాయకులు అత్మేలా శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, కందగట్ల రాంచందర్, సుదంశీ మహారాజ్, పరశురామ్ మహారాజ్, దను మహారాజ్, సాంబ మహారాజ్, నటరాజ్ గౌడ్,నాయిడి పోతన్న,జన్మదినోత్సవ వేడుకలను తిలకించేందుకు పలు గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

## కమనీయం కడు రమణీయం సీతారామ కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



నర్సింగ్ పల్లి ఇందూరు తిరుమల క్షేత్రంలో అత్యంత వైభవంగ జరిగిన శ్రీరామ నవమి వేడుకలు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది. అర్చక స్వాములు రోహిత్ కుమారాచార్య, శ్రీధర్ స్వామి ఆలయ ధర్మకర్త నర్సింహ రెడ్డి దంపతులు, విజయసింహా రెడ్డి దంపతులు పాల్గొని కన్యాదాన ఫలసిద్ధి చేసి ప్రజలందరికి ఆ కన్యాదాన భాగ్యాన్ని అందజేశారు. "ర" అంటే కష్టం "మ" అంటే హరణం ఈ కలియుగంలో కష్టాలు తొలిగి సుఖాలు పొందడానికి "రామ" మంత్రమే తారక మంత్రం అని రోహిత్ స్వామి తెలియజేసారు. ఆలయ ఆస్థాన గాయకులు సాత్విక, నందినిలు తమ గానామృతంతో స్వామి వారి కీర్తనలను అద్భుతంగ పాడి రక్తి కట్టించారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి దంపతులు, విజయసింహ రెడ్డి దంపతులు, ఎంపీటీసీ రాములు, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రమేష్, రాజేశ్వర్, మురళి, సురేష్, భూం రెడ్డి, చిన్నయ్య, సాయిలు, వేద పండితులు రోహిత్ కుమారాచార్యులు, శ్రీధర్ స్వామి, విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ వేడుకల్లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీరామ నవమి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఏసిపి శ్రీనివాసరావు చైర్మన్ తులసి రావు,తో కలిసి పాల్గొన్న, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుని సంతాప సభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాకు చెందినటువంటి ఎర్ర శ్రీకాంత్ గుండె నొప్పితో చనిపోవడంతో జిల్లా కమిటీ తరఫున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీ అఖిల భారత మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరుగుతున్నందున అఖిల భారత మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ప్రతినిధులలో ఒకరుగా ఉన్న శ్రీకాంత్ గత నాలుగు రోజులుగా చురుకుగా మహా సభల్లో పాల్గొని చివరి రోజున ఈరోజు గుండె నొప్పి రావడంతో అక్కడే ప్రాణాలు వదలడం జరిగిందని తెలిపారు. ఎర్ర శ్రీకాంత్ ఖమ్మం జిల్లాకు చెందిన వారని అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం కోసం పరితపించారని, ఆయన పోరాట పట్టిమను గుర్తించి గత రెండు మహాసభల నుంచి రాష్ట్ర కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నికైనరని భాగంగానే రెండవ తేదీ నుంచి జరిగే అఖిలభారత మహాసభలకు ప్రతినిధిగా ఎన్నికై మహాసభల్లో పాల్గొంటున్న సందర్భంలో గుండె నొప్పి వచ్చి ప్రాణాలు వదలటం జరిగిందని, ఆయన మరణం పార్టీ ఉద్యమానికి తీవ్ర లోటని, ఆయన ఏ ఆశయం కొరకు ఉద్యమంలో ఆదర్శంగా నిలిచారు, ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు చేయాలని, ఆయన మరణానికి పార్టీ జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, నాయకులు కటారి రాములు, ఉద్ధవ్, దినేష్, రాజు, సుచిత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో ఇందూర్ విద్యార్థుల ప్రతిభ...

### విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష లలో సీట్లు సాధించిన విద్యార్థులను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అభినందించారు.బోధన్ పట్టణంలోని ఇందూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు సాదించారు. ఐదుగురు విద్యార్థులు సీట్లు లభించడంతో పాఠశాలలో చదువుతున్న రిస్విత, వై.ఆరుషి, అస్మిత ,సాత్విక్ లకు నవోదయలో ప్రవేశం పొందారు.వీరిని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శాలువాతో సన్మానించారు .మంచి భవిష్యత్ కోసం శ్రద్ధ గా చదువుకోవాలని,ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఉన్నత ఫలితాలు సాధించిన ఇందూర్ పాఠశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్,నాగేశ్వర రావు,పులి శ్రీను, పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

శ్రీరామనవమి సందర్భంగా ఖిల్లా రఘునాథ ఆలయంలో శ్రీరాములవారిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ దర్శించుకున్నారు. సందర్భంగా ఆదివారం ఇలా రామాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా ప్రజలకు శ్రీ రాములవారి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ను ఘనంగా సన్మానించారు.



## కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జైతాపూర్,ఏఆర్పీక్యాంప్ గ్రామాలలోని రామాలయాలతో పాటు సారంగాపూర్ ఎన్సీఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద గల శ్రీకోదండ రామాలయంలలో శ్రీరామ నవమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవానికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలను ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు,గ్రామ పెద్దలు సమర్పించుకున్నారు.వేద పండితుల మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపారు.రామయ్యకు, సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన జగత్ కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ ప్రాంగణాలు శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోయాయి.ఆలయ అర్చకులు ఉత్సవ విశిష్టతను మరియు వధూవరుల వంశాల విశిష్టతను వివరిస్తూ శ్రీ సీతారాముల ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.చల్లని సీతమ్మకు చక్కని రామయ్యకు చూడ చక్కని జోడి అని తెలిపారు.వీరిజంట కన్నులకు పంట అని కొనియాడారు. పలు గ్రామాల పెద్దలు సీతమ్మ వారి తరపున ఒక బృందం,రామయ్య తరపున ఒక బృందం కూర్చుని కల్యాణ మహోత్సవ వైభవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం తమ తమ గ్రామంలోని రామాలయం లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని,గ్రామ ప్రజలు పాడిపంటలతో చల్లగా ఉండాలని రాములవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను చేశారన్నారు.అలాగే అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్ ఇండియా పోలీస్ హాకీ టోర్నమెంట్‌కు జిల్లా పోలీస్ క్రీడాకారులు

### రాష్ట్ర జట్టులో అరవింద్, మహిపాల్, సురేష్

### అభినందించిన జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంగారెడ్డి, రమణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ హాకీ పోలీస్ టీమ్ కు నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు పోలీస్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో లావుడియా అరవింద్ (ఎల్లారెడ్డిపల్లి), బడావత్ మహిపాల్ (తూంపల్లి), లావుడియా సురేష్ (ఎల్లారెడ్డిపల్లి) ఎంపికైనట్లు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విశాఖ గంగారెడ్డి, సదామస్తుల రమణ తెలిపారు. వీరు ఈ నేల 7 నుంచి 15 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరిగే అల్ ఇండియా పోలీస్ హాకీ టోర్నమెంట్ లో పాల్గొంటారన్నారు. ఈ ముగ్గురు ప్రస్తుతం నిజామాబాద్ లోని కమిషనరేట్ ఆఫీసులో పోలీసు



కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరి ఎంపిక పట్ల నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది . ఈ సందర్భంగా వీరిని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి పింజ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ టీ. విద్య సాగర్ రెడ్డి, రిటైర్డు హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజు, సంయుక్త కార్యదర్శులు ఎండి జావిద్, ఎండి ఆరిఫ్, చిన్నయ్య, ఈసీ మెంబర్స్, సీనియర్ హాకీ క్రీడాకారులు, నాగేష్, సంతోష్ ఠాకూర్, సుధీర్, కత్తి శీను, నవనీత్, జిమ్మి రవి తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పోచారంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో కోదండ రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామనవమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కళ్యాణమ హెూత్సవానికి అవసరమైన పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు సమర్పించుకున్నారు.అర్చకుల వేద మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీరామునికి, సకల సుగుణాల రాశి అయిన సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన జగత్ కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ ప్రాంగణాలు మొత్తం శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోయాయి.ఆలయ అర్చకులు ఉత్సవ విశిష్టతను మరియు వధూవరుల వంశాల విశిష్టతను వివరిస్తూ శ్రీ సీతారాముల ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.చల్లని సీతమ్మకు చక్కని రామయ్యకు చూడ చక్కని జోడి అని సుభాషించారు.వీరి జంట కన్నులకు పంట అని కొనియాడారు.గ్రామా పెద్దలు సీతమ్మ వారి తరపున ఒక బృందం,రామయ్య తరపున ఒక బృందం కూర్చుని కల్యాణ మహోత్సవ వైభవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా కోలా ఇంద్రకరణ్, అంజనీ కుమార్,నిరడి రవికుమార్ లు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం తమ తమ గ్రామంలోని రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించు కుంటామని, గ్రామ ప్రజలు పాడిపంటలతో చల్లగా ఉండాలని రాములవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లను చేశారు.అనంతరం ఆలయంలో 80మంది స్వాములకు బిక్ష కార్యక్రమం చేపట్టారు.పల్లకి సేవ కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీడిసి చైర్మన్ అంజనీకుమార్, క్యాషియర్ లక్ష్మయ్య, గుండ్ల సాయిలు,పోశెట్టి, నరేందర్ గోవిందరెడ్డి,రామచందర్ అల్వాల శ్రీను,నాగరాజు,కందగట్ల రాంచంధర్, మల్లెపూల శ్రీనివాస్,దండెం సాయిలు, ప్రదీప్,ఇస్తారీ, ముత్తెన్న, గ్రామస్తులు, పెద్దలు, మహిళలు,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తను పరామర్శించిన ఆదే ప్రవీణ్ కుమార్

### నిత్యావసర సరకులు, ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త యాదగిరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణా బీసీ మహాసభ జిల్లా కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో స్థానిక ముదిరాజ్ వీధిలోని ముదిరాజ్ సంఘం దగ్గర డివిజన్ నెంబర్ 44లో 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేస్తున్న, అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్త అయినా ఐలాపురం యాదగిరి అలియాస్ మేసిడి యాదగిరి కొన్ని నెలల కిందట నుంచి పక్షవాతంతో మంచం పట్టి ప్రస్తుతం కడుపులో పేగులు దెబ్బతిని కడుపు వాపుతో ఉబ్బి పోయి మంచం నుంచి క్రిందికి దిగలేని పరిస్థితుల్లో తీవ్రమైన అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న యాదగిరిని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, తెలంగాణా బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ కోనేరు సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల శేఖర్, వేముల దేవి దాసు, ఎడ్ల అశోక్ వీరంతా యాదగిరిని ముదిరాజ్ వీధిలోని వారి ఇంటికి వెళ్లి యాదగిరికి మనోధైర్యం ఇచ్చారు. అదేవిధంగా ఒక సంచి బియ్యము, రెండు నెలలకు సరిపడా పప్పులు, ఉప్పులు, నూనె, పసుపు, కారము, చింతపండు, సబ్బులు, చక్కెర, చాపత్తి తదితర నిత్యవసర వస్తువులు అన్నీ స్వయంగా ఆదే ప్రవీణ్ కుమార్ అందజేశారు. 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేసిన ఆయన ఈరోజు మంచం పట్టడంతోని ఆయనను ఆదుకోవాల్సిన కనీస ధర్మంగా భావించి శ్రీరాముని పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం తలపెట్టినట్టు ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ త్వరగా యాదగిరి కోలుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్దలు యాదగిరిని రాజధాని హైదరాబాదులో మంచి ఆసుపత్రులలో ప్రభుత్వం తరఫున వైద్య సహాయం అందేటట్లు బాధ్యత తీసుకోవాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దృష్టి కూడా తీసుకెళ్లి వారికి మెరుగైనా వైద్య సదుపాయం సౌకర్యం కలిగించి తక్షణం వారు కోలుకోని తిరిగి పార్టీ కార్యక్రమంలో, ప్రజా జీవితంలో పాల్గొనేటట్లు చూడాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను ఆయన కోరారు. భార్యా పిల్లలు లేని ఒంటరి జీవితం గడుపుతున్నారు కాబట్టి వారిని ఎల్లవేళలా కంటా కనిపెడుతున్నటువంటి చెల్లెలు బాలామణి, అల్లుడు అనిల్ ను ఐటం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. తాను తిరిగి ప్రజా జీవితంలో కాంగ్రెస్ పార్టీకి వారి సేవలను ఉపయోగించుకోవాలని, ఈ సందర్భంగా వారికి మనోధైర్యంను చెబుతూ తమకు తోచింది పండుగ పూట శ్రీరాముల వారి కళ్యాణం సందర్భంగా ఇటువంటి మంచి పనికి మన దేవా దేవుడు శ్రీరాముల వారే ఆదేశించినట్లు భావిస్తూన్నాననీ, నాతో ఈ ఉడతాభక్తి సహాయం చేశానన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# దళిత పేదవాడి ఇంట్లో...

## దొరవారు సన్న బియ్యంతో సతీ సమేతంగా సహపంతి భోజనం

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం దొడ్డు బియ్యం దళారుల పాలు
- ప్రజా పాలన సన్నబియ్యం పేదలకు రెండు పూటల భోజనాలు
- ప్రజల్లో ఎన్ని అపోహలు సృష్టించిన రానున్న రోజుల్లో హామీలను అమలు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించే దొడ్డు బియ్యం ప్రజల కడుపు నింపేది కాదని, పేద ప్రజలు తీసుకున్న బియ్యం దళారుల పాలు అయ్యేదని. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం నీడ మేరకు అందిస్తున్న సన్న బియ్యం ప్రతి ఇంట్లో పేద ప్రజలకు రెండు పూటలా కడుపునిండా భోజనం కల్పిస్తుందని మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యం దళిత లబ్ధిదారుడి ఇంట్లో సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సమేతంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహపంక్తి భోజనాన్ని చేసి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం నీడ మేరకు సన్న బియ్యం లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల ఇంట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు వారితో కలిసి భోజనం చేయాలన్న ఆదేశాలతో ఆదివారం దళితుని ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనాన్ని ఆరగించడం సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలు రెండు పూటల కడుపునిండా భోజనం చేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వం దొడ్డి బియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకునేదని ఆ బియ్యాన్ని పేద లబ్ధిదారులు తినకుండా దారుల పాలు చేయడం తో రైస్ మిల్లర్ల పాలు అయ్యేదని ఆయన వివరించారు. ప్రభుత్వం సాహసపేతంగా ప్రతి లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేయడంతో పేదలు తృప్తి చెందుతున్నారని తెలిపారు. సన్న బియ్యం పండించే రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తూ ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వంతో కోరారు. ప్రతిపక్షాలు ప్రజల్లో ఎన్ని అపోహాలు సూచించిన భవిష్యత్తులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పంతంగి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల విందుగా
## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం.. పల్లకి సేవ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో గల శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ ఆలయం ప్రదమ వార్షికోత్సవ సందర్భముగా శ్రీరామ నవమిని పురస్కరించుకొని రామాలయం ఆలయ కమిటీ, విడిసి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీసీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగాకనుల విందుగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కళ్యాణమ మహోత్సవానికి అవసరమైన పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను కమిటీ సభ్యులు సమర్పించారు .వేద బ్రాహ్మణుల వేద మంత్రోచ్ఛరనాల, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిగింది . శ్రీరామునికి, సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన జగత్ కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు రామాలయ ప్రాంగనం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. శ్రీ నరసింహుల సురేష్ శాస్త్రి బృందం ఉత్సవ విశిష్టతను వధూవరుల వంశాల విశిష్టతను వివరిస్తూ శ్రీ సీతారాముల ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.కుమారుని పెండ్లి జరిపిస్తే ఒకతరం వారికి నరకపాపం తొలుగుందని అదే కూతురు పెండ్లి జరిపిస్తే అటు ఏడుతరాలు, ఇటు ఏడుతరాలు నరకం తప్పి పుణ్యలోక ప్రాప్తి లభిస్తుందని తెలియజేశారు.సీతమ్మకు రామయ్యకు చూడ చక్కని జోడి అని ఈ సందర్భముగా .పండితులు తెలియజేశారు.గ్రామ పెద్దలు, రామాలయాల కమిటి సభ్యులు,సీతమ్మ వారి తరపున ఒక బృందం,రామయ్య తరపున ఒక బృందం కూర్చుని కల్యాణ మహోత్సవ వైభవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .సాయంత్రం 7-00 గంటలనుండిగ్రామ ముఖ్య విధులగుండా శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ నిర్వహించారు.భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. గ్రామమంతా రామ నామంతో మారు మార్మోగింది. రోజంత భక్తులకు చల్లటి మంచినీటి సౌకర్యం శ్యామియానాలు. ఆలయ కమిటి ఏర్పాటుచేసింది. కార్యక్రమంలో గ్రామపెద్దలు, విడిసి, రామాలయ కమిటి, యువతి యువకులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా సీతారాముల కళ్యాణం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సీతారాముల కళ్యాణం రామాలయంలో కన్నుల పండువగా నిర్వహించారు. బోధన్ లోని శక్కర్ నగర్ కోదండ శ్రీ రామలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు.స్వామి వారి ఉత్సవ మూర్తులను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చారు. హైదారాబాద్ కు చెందిన రీట అగర్వాల్, గోపాల్ అగర్వాల్ లు కళ్యాణ మహోత్సవానికి సహకారం అందజేశారు. బోధన్ ఎసిపి శ్రీనివాస్ స్వామి వారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ప్రవీణ్ మహారాజ్ వేద మంత్రోచ్చారణలు,బాజా బజంత్రీలతో సీతమ్మ, రామచంద్రస్వామి వార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.బాజా బజంత్రీలతో సీతమ్మ, రామచంద్రస్వామి వార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని తిలకించి పులకించారు.కాగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉదయం నుంచే ఆలయానికి బారులు తీరారు.సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించారు.బోధన్ లోని ప్రముఖులు న్యాయమూర్తి శేష తల్ప సాయి, బోధన్ తహసిల్దార్ విఠల్,మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మా శరత్ రెడ్డి దంపతులు ఈ మహోత్సవానికి హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ఈ శ్రీరామనవమి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు విశ్వనాథం, కోశాధికారి లక్ష్మణ్ గుప్తా, సభ్యులు రమేష్ బాబు, శివ శంకర్ రెడ్డి,సత్యనారాయణ, ఎం రామచంద్ర ,కనకరాజు, మొదలయ్య, పెర్కేస్వామి, మిద్దెల రామ రాజు తది తరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



హనుమాన్ జనోత్సవం, బ్రహ్మోత్సవం సందర్భంగా పట్టణంలోని మారుతి మందిరంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండేడి శంకర్, రాచర్ల రాజేంద్ర ప్రసాద్, ఆలయ అర్చకులు ప్రవీణ్ శర్మ ఉన్నారు.

## రెండు రోజులు
## సాటాపూర్ రైల్వేగేటు మూసివేత...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులో గల సాటాపూర్ రైల్వేగేటును నేటి నుండి రెండు రోజుల పాటు తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు నిజామాబాదు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వేట్రాక్ మరమ్మత్తులు, అభివృద్ధి పనుల్లో భాగంగా సోమవారం ఉదయం నుండి మూసివేయనున్నామన్నారు.తిరిగి పనులు పూర్తయిన తర్వాత యధావిధిగా వాహనాల రాకపోకలు సాగించవచ్చున్నారు.ఇదిలా ఉండగా ముందస్తు సమాచారం లేకుండా ఆదివారం గేటు మూసివేయడంతో ఏఆర్పీక్యాంపు, దుబ్బాతండా, బ్రాహ్మణ పల్లి గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో గేటు మూసివేతను నేటికీ వాయిదా వేశారు. ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల గుండా రాకపోకలు సాగించాలని కోరారు.

## వెంకటేశ్వర కాలనీలో దొంగతనం...

### కిలో వెండి,తులం బంగారం,30వేల నగదు చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని వేంకటేశ్వర కాలనీకి చెందిన ఈశ్వర్ దాస్ ఇంట్లో శనివారం రాత్రి దొంగతనం జరిగినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు.ఈశ్వర్ దాస్ దంపతులు గత శుక్రవారం హైదరాబాదులో ఉండే తన కుమారుని వద్దకు వెళ్ళాడు.ఆదివారం ఉదయం కాలనీకి చెందిన అరుణ్ కుమార్ ఈశ్వర్ దాస్ కి ఫోన్ చేసి తన ఇంటి తలపు తాళాలు పగలగొట్టి ఉన్నాయని తెలిపాడు.ఈశ్వర్ దాస్ హైదరాబాద్ నుండి ఇంటికి రాగా తన ఇంటి తలుపులు తెరిచి ఉండి బీరువాలోని కిలో వెండి,తులం బంగారు ఆభరణాలు, 30,000/-నగదు,సీసీటీవీ కెమెరా హార్డ్ డిస్క్ ను దొంగలించారని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఈశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటనారాయణ తెలిపారు.

## ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం
## కలిగిన ఏకైక పార్టీ బిజెపి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

### ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





పార్టీ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడంతోనే ఈ రోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ నాయకుల పార్టీ కాదు.. కార్యకర్తల పార్టీ, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడంతో ఈ రోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. కోట్లాది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చుడానికి అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ ముందు దేశం, తర్వాత పార్టీ, చివరికి నేను’ అన్న ఆలోచనతో బిజెపి కార్యకర్తలు పార్టీ కోసం పని చేస్తుందన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి సమాజంలో చివరి వ్యక్తికి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ, అటల్ జి, అద్వానీ జి తదితర అగ్రనేతల మార్గదర్శనంలో, అమిత్ షా, జె.పి నడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుకు అభిమానులుకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, స్రవంతి రెడ్డి, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వీపర్లు, స్కావెంజర్లకు ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




స్వీపర్లు, స్కావెంజర్లకు ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్ల జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు టి. చక్రపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా వేతనాలు నిర్ణయించి బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని అన్నారు. కేటాయించిన డబ్బులను స్థానిక ప్రధానోపాధ్యాయులు, పొదుపు మహిళా సంఘం ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, కానీ స్థానిక అధికారులు కార్మికుల పనికి కేటాయించిన డబ్బులను ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో కాకుండా ఇష్టా రీతిన వేతనాలు చెల్లించడం జరుగుతుందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వీపర్లు, స్కావెంజర్లను కార్మికులుగా గుర్తించాలని, చట్ట ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ ఐ, ఇన్సూరెన్స్, యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ తరపున ఎల్లవేళలా పోరాటానికి సిద్ధంగా ఉంటామని, యూనియన్ ఇచ్చే పిలుపులో మీరంతా భాగస్వాములు కావాలని, యూనియన్ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన కమిటీని 18 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### జిల్లా నూతన కమిటీ ఇదే

గౌరవ అధ్యక్షునిగా వై. ఓమయ్య, అధ్యక్షునిగా టీ. చక్రపాణి, ఉపాధ్యక్షులుగా రాధా, స్రవంతి, ప్రధాన కార్యదర్శిగా వసంత, కార్యదర్శిగా సోఫియా, ఉదయ లతోపాటు 13 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-04-2025


# వాస్తవాలను ఏఐతో ముడిపెడ్తరా?

- రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చేలా సీఎం రేవంత్ తీరు
- ఇప్పటికైనా తెలివి తక్కువ పనులు మానుకోవాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కంచె గచ్చిబౌలి వాస్తవాలను ఏఐకు ముడిపెట్టడం హాస్యాస్పదమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. హెచ్‌సీయూలో నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జిలు, జింకల చావులు, బుల్డోజర్లు కూడా ఏఐ సృష్టేనా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూపై ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రేవంత్ తీరు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా ఉందని విమర్శించారు. సీఎం స్థాయిలో జరగాల్సిన రివ్యూలా లేదని పేర్కొన్నారు. సీఎం తీరును చూసి సామాన్య ప్రజలు సైతం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారులు, అనుచరులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే మంచిదని హితవు పలికారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించడం రేవంత్ పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ కంచె గచ్చిబౌలిలో పుట్టిందా, అక్కడ ఊరకుక్కలు, జింకలను చంపింది ఏఐ సృష్టేనా అని నిలదీశారు. లేనివి సృష్టించడం, తప్పుడు ప్రచారాలు చేయడం రేవంత్‌కే అలవాటని చెప్పారు. ఈ విషయంలో కోర్టుకు పోతామంటే వాళ్లకు చీవాట్లు తప్పవని తెలిపారు. సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే వాళ్ల ఆలోచన మార్చుకోవాల్సిందని హితవు పలికారు. యూనివర్సిటీనే మార్చుతామన్న రేవంత్ లీకులు అనాలోచితమేనని, అసలు కొత్తగా యూనివర్సిటీ అనుకుంటున్న దగ్గరే 400 ఎకరాలు కూడా ఇచ్చుకోవచ్చు కదా అని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని, రేవంత్ ఇప్పటికైనా తెలివి తక్కువ పనులు మాని అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిందని హితవుపలికారు.

## చిన్నమండవలో ఘనంగా శ్రీరామనవమి

### అన్నదాన ప్రారంభించిన చింతకాని ఎస్ఐ నాగుల మీరా



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ ద్వారా శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఎస్‌కె నాగుల మీరా చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం సీతారామ కళ్యా ణంలో భాగంగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోలాటాల,డప్పు చప్పుడల మధ్య, గ్రామంలో పండగ వాతావరణంతో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో అందరూ సుఖ సంతోషాల తో, ఆయురారోగ్యాలతో ,పాడిపంటలతో,సంతోషంగా ఉండాలని ఆ సీతారామచంద్రస్వామి అనుగ్రహం ఉండి మంచి పంటలు పండాలని, ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోర్ల కృష్ణ, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ పర్చగాని ఎల్లయ్య, మాజీ వైఎస్ సర్పంచ్ పర్చగాని వీరబాబు,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పర్చగాని వేణు గ్రామ పెద్దలు మోర్ల గోవిందు,పర్చగాని వెంకటరాములు శేషయ్య , ఎల్లయ్య కందిమల్ల శ్రీనివాసరావు పర్చగాని వెంకటేశ్వర్లు, కోయ నాగేశ్వరరావు,ఈర్ల లక్ష్మీనారాయణ, కొమ్మ కృష్ణ ,మోచర్ల చంద్ర శేఖర్ మొగిలి శ్రీకాంత్,పర్చగాని గోపి చింతకాని కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు సతీష్ పర్చగాని వెంకటి వెంకట్ రెడ్డి, తుపాకుల సైదులు, పర్చగాని రాము,బండి అప్పారావు,పోలీస్ సిబ్బంది బాలకృష్ణ,నాగార్జున తదితరులు, గ్రామా పెద్దలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం...!



### ఆలయానికి తరలి వెళ్లిన వందలాది మంది భక్తులు

### శాస్త్రోక్తంగా నిర్వహించిన ఆలయ పూజారి నిఖిల్ శర్మ



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం ఆలయ కమిటీ సభ్యులు అట్టహాసంగా నిర్వహించారు. పెండ్లి పెద్దలుగా శ్రీరాం వెంకన్న దంపతులు,వాన మాలై పురుషోత్తమ స్వామి దంపతులు, కొడిమెల రఘువీర్ దంపతులు పీటలపై కూర్చోని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారి నిఖిల్ శర్మ , భరద్వాజ్ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా రాములోరి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి కల్యాణం నిర్వహించెందుకు ఆలయ కమిటీ సభ్యులు అయిన శ్రీరాం నాగన్న, శ్రీరంగం జనార్ధన్ భోనగిరి మురళి,మంచాల గౌరీశంకర్, ప్రతాపని వెంకన్న, ప్రతాపని శివయ్య,శ్రీరంగం శ్రీను,ఇరుకుల రమేష్, స్థిరంగం మోహన్ ప్రతాపంని శంకర్రావు ఆధ్వర్యంలో పలువురు దాతలు విరాళాలు అందించగా సీతా రాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అనంతరం సాయంత్రం సీతారాముల విగ్రహాలతో వాడవాడలా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ రంగారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తెం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సూదగాని నాగేష్, వడ్లకొండ ఆదం,గాడి పెల్లి జీవన్,గాడి పెల్లి అనిల్, దేశ గాని రాములు, అనంతగిరి బ్రహ్మం, నారాయణ, మరియు వివిధ కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పీసీసీ కార్యదర్శి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని రామేశ్వరపల్లి గ్రామంలో ఆదివారం పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి తన నివాసంలోజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భిక్కనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, ఇటిక్యాలవెంకటేశ్వర్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, పుట్ట బాలు, పిల్లిసంతోష్, బొంది గణేష్, మంగలి నరసింహులు, పాపనోళ్ళ నరసింహులు, మంగలి శ్రీనివాస్, మంగళ్ బాబు,పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డిని శాలువాతో ఘనంగాసత్కరించారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం..

### శోభయమానంగా దేవాలయాలు

### అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని స్టేషన్ - రావినూతల లోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆవునూరి సతీష్ - కల్పన, నున్నం సైదులు- సౌజన్య లు పీటల మీద కూర్చోగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పల్లపోతుల గోపి, గుర్రం పూర్ణయ్య,రంగా జనార్ధన్, రాయపూడి శ్రీనివాసరావు,చెడె వెంకటేశ్వరరావు,గురవయ్య, బోలగాని కొండ,అంబటి రవి,గ్రామ. పెద్దలు చావా వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరావు, షేక్ వజీర్, బానోత్ కొండా,గుగులోత్ పంతు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.బిజెపి తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు (పండు) భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సాయిబాబా, జిల్లా నాయకులు గాజుల మహేందర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా సీతారాముల వారి కళ్యాణం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





మండ పరిధిలోని నాగులవంచలో శ్రీ గజిగిరి నరసింహస్వామి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఘనంగా సీతా శ్రీరాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అనంతరంభారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు . అంతకుముందు ఎదుర్కోల కార్యక్రమాన్ని కనులు విందుగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాయపూడి వెంకట రామారావు దంపతులు, దేవాలయ చైర్మన్ నారగాని శ్రీను, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, తోటకూర వెంకట నరసయ్య ,ముత్తినేని వెంకటేశ్వరరావు, కొండ గోపి , వెచ్చ మంగపతి రావు ,ఆలస్యం రవి,చావా అరుణ్ కుమార్ ,మద్దినేని వెంకటేశ్వరరావు ,రౌతు అప్పారావు, పసుపులేటి శ్రీనివాసరావు ,బైరు వెంకటేశ్వర్లు ,ఎల్లంపల్లి సతీష్, అనగాని రామారావు ,కాసాని బాల కుమార్ గౌడ్, ఆలస్యం బసవయ్య, ఏటుకూరి రవి, సిలువేరు సైదులు, అంబటి రాజేంద్ర ప్రసాద్ ,ఎల్లంపల్లి అప్పారావు ,గురజాల జయ, ఆలస్యం శంకర్, తోటకూరు పుల్లారావు, ఇమ్మడిశెట్టినారాయణరావు,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి ,రొయ్యల వెంకట నరసయ్య,నెల్లూరి రమేష్ ,అంబటి లచ్చయ్య, అంబటి రాజేష్,వంకాయలపాటి గోపాలరావు తన్నీరు నరసింహారావు, అనగాని శ్రీను, బైరు రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అడవి రాముల దగ్గర సీతారాముల కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ రామసముద్రం దగ్గర ఉన్న అడవి రాముల వారి దగ్గర సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు .కార్య( కమంలో కూచిపూడి చంద్రశేఖర రావు ,సామినేనిబాబురావు,వంకాయలపాటి లచ్చయ్య ,అంబటి వెంకటి, అంబటి శాంతయ్య , నెల్లూరి రమేష్,అంబటి వెంకటేశ్వరరావు,తోటకూరి నాగేశ్వరరావు, మునుకుంట్ల సుబ్బారావు, వంకాయలపాటిసత్యనారాయణ,అంబటి లచ్చయ్య, కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వరరావు, నెల్లూరు నవీన్,ఆలస్యం రవి, ఏటుకూరి రవి,అనగానే ఎల్లయ్య, కందిమల్ల రామారావు , కూచిపూడి రామారావు ,అంబటి రాజేంద్ర(ప్ర సాద్, అనగాని మంగయ్య, బైరు వెంకటేశ్వర్లు, కందిమల్ల పుల్లయ్య , కందిమల్ల రవి, వంకాయలపాటి వెంకటరమణ, ముప్పిడి వెంకటేశ్వర్లు, తురక ఎంకన్న, కందిమల్ల వీరబాబు,బట్టు తిరుపతిరావు, అనగాని వీరయ్య, కాసాని బుచ్చిబాబు, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, తోటకూర పుల్లారావు, రొయ్యల వెంకట నరసయ్య, కంభం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాల దేవస్థానంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం

### ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)
నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నందు శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవానికి హాజరైన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామ చంద్రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వీరన్న, అనంతుల శ్రీను కనకటి పల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నెం దశరథ, కనకటి నగేష్, గునగంటి వెంకన్న ,మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాస శంకర్, నాయకులు వేల్పుల వెంకటమల్లు, ఉదయ్, రఘు , కిరణ్, దరిపెల్లి వెంకన్న, శ్రీధర్,మన్నెం నరేష్,మహేష్, పరమేష్, కాట్ల నగేష్, యమగాని రమేష్,దేవాలయ కమిటీ మెంబర్లు కాసం ప్రసాద్, వేల్పుల కొమరామల్లు, మెంచు వెంకన్న, ఆగిరెడ్డి, కొమ్ము రవి గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సీతారామ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చింతకానిలో అన్నదానం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని
శ్రీ రామనవమి సందర్భంగా చింతకానిలో రామాలయం వద్ద సీతారాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఈ కళ్యాణం మహోచ్ఛవంలో ఇమిడిశెట్టి సంతోష్,అనీల దంపతులు పీటలు మీద కూర్చొని కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు కళ్యాణ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి చింతకాని వాస్తవ్యాలు కీర్తిశేషులు ఇమిడిశెట్టి, భద్రయ్య రాజకుమారి కుమారుడు అయిన సంతోష్,అనీల దంపతులు 1,50,000/ లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహకారము తో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు .ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థాన చైర్మన్ కిలారు జగన్ మోహన్ రావు ,మాజీ సర్పంచ్ కిలారు సరోజిని , మాజీ దేవస్థాన చైర్మన్ మల్లెల సత్యనారాయణ బండి సైదేశ్వరరావు పోట్ల బాబురావు మాజీ ఎంపీపీ మేకనబోయిన రాంబాబు ,మాజీ వార్డు మెంబర్ ,కిలారు బాబూరావు ,షేక్ రహీంతుల్లా బండి మంగమ్మ ,పెద్దిపాక నిర్మల ,చింతల సైదులు,కోల నాగేశ్వరావు ,చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు ,బండి పూర్ణచంద్రరావు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం చేసిన సంతోష్,అనీల దంపతులను ఆశీర్వదించటం జరిగింది.

## దాతకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
మండల పరిధిలోని నాగులవంచ రామాలయంలో కళ్యాణానికి ఖమ్మంనకు చెందిన వెంకట్రామ జువెలరీ మార్ట్ అధినేత రాయపూడి వెంకట రామారావు దంపతులు రెండు లక్షల విరాళం ప్రకటించిన సందర్భంగా వారిని గ్రామస్తులు, మరియు దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీను ,ఇతర కమిటీ సభ్యులు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బిటి రణదీవే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు

## సిఐటియు ఆద్వర్యంలో ఘనంగా బిటి రణదీవే వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




అన్ని యూనియన్లు ఏకతాటి పైకి తీసుకురావడానికి ఐక్య పోరాటాలకు నేలవుగా ఉండాలని ఉద్దేశ్యంతో సిఐటియు ను స్థాపించడం జరిగిందనీ, ఆయన స్ఫూర్తితో మే 20న జరిగే జాతీయ సమ్మెను అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఐక్యంగా విజయవంతం చేద్దామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు పిలుపునిచ్చారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి అధ్యక్షతన ఆదివారం బిటి రణదీవే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రణదీవే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, బిటి రణదీవే ఉన్నత స్థాయి చదువుకున్న అనంతరం తన తండ్రి కోరిక మేరకు ఉద్యోగం చేయకుండా కార్మిక వర్గం నష్టపోతున్న తీరును గమనించి, కార్మిక వర్గ యూనియన్ లో క్రియాశీలకంగా పని చేయడం జరిగిందని, ఒక పత్రికను సైతం స్థాపించి, కార్మిక వర్గ సమస్యల పట్ల ఆలోచింపచేయడంలో పత్రికను బహుళ ప్రాచుర్యం పొందేలా చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని, అనేకమార్లు జైలు నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నారన్నారు. చివరకు ఆయన తండ్రి చనిపోయినప్పుడు అంత్యక్రియలకు సైతం వెళ్లకుండా, జైల్లోనే నిర్బంధించారని, అనేక క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని, అన్ని కార్మిక సంఘాలను ఉమ్మడిగా తీసుకురావడంలో అప్పుడున్న యూనియన్లు విఫలమవుతుందని గమనించి, 5వేల మంది ప్రతినిధులతో మహాసభను ఏర్పాటు చేసి సిఐటియును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సిఐటియు స్థాపన అనంతరం జరిగిన మొదటి జాతీయ సమ్మెను ముందుండి విజయవంతం చేయడంలో ఆయన చేసిన కృషిని మర్చిపోలేమన్నారు. అనంతరం ఆయన ఆశయాల ప్రకారమే ప్రతి పోరాటంలోని అన్ని కార్మిక సంఘాలను ఉమ్మడిగా ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఐక్య పోరా టాలను చేయించడంలో నేడు సిఐటియు క్రియాశీలకంగా పనిచేస్తుందని తెలిపారు. భవిష్య త్తులోనూ ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా ,కార్మిక వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, కార్మికుల హక్కులను కాపాడుకోవడంలో పోరాటాలు నిర్వహిస్తామని, మే 20న నిర్వహించూ జాతీయ సమ్మె విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య, సిహెచ్పి పిట్ కార్యదర్శి అయిందాల శ్రీనివాస్, కేకే -5 గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్ , వర్క్ షాప్ పిట్ కార్యదర్శి బేతి భరత్, సివిల్ పిట్ కార్యదర్శి అంగడి రాజ్ కుమార్, కాసిపేట 2 గని పిట్ కార్యదర్శి బుద్దే సురేష్, ఏరియా ఆసుపత్రి పిట్ కార్యదర్శి పసుపునూటి శ్రీకాంత్, కేకే డిస్పెన్సరీ పిట్ కార్యదర్శి పంగ మల్లేష్, శ్రీకాంత్, కాసీపేట్ 1 గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నాగవెల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, ఆర్గనైజర్లు ఆదర్శ్, ధరిశెట్టి సురేష్, లింగాల రమేష్, కలవల శ్రీనివాస్, రాజ్ కుమార్, మనోజ్, అరుణ్, రాంబాబు, తాజుద్దీన్, అల్వాల అభిలాష్ లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధికి బిజెపి కృషి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గత 46వ సంవత్సరాలుగా బిజెపి పార్టీ పేద ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కృషి చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. బిజెపి 46వ అవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, అర్చన టెక్స్ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అమలు చేస్తు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పని చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, దుర్గం అశోక్, గాజుల ముఖేష్ గౌడ్, పట్టి వెంకటకృష్ణ, ఎనగందుల కృష్ణమూర్తి, అమిరిశెట్టి రాజ్ కుమార్, బియ్యాల సతీష్ రావు, కర్రె లచ్చన్న, తోట మల్లికార్జున్, వేముల దుర్గాప్రసాద్, బెల్లంకొండ మురళి, రాజమౌళి, శివ లు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### పూలమాల వేసి నివాళులు అర్పించిన రహీమ్ షరీఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



స్వాతంత్ర్య సమర యోధుడు,సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ,సామాజిక విప్లవ యోధు డు మాజీ ఉప ప్రధాని డాక్టర్,బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్..

## లబ్దిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన వెన్రెడ్డి శిశుపాల్ రెడ్డి కి మును గోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 42000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేయడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం పేదల పక్షాన,ప్రజా పాలన చేస్తుందని అన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,మంచాల దశరథ, బక్కతట్ల వెంకటేశం,తొలుపునూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం

### జార్జ్ రెడ్డి వర్ధంతి సభలను విజయవంతం చేయండి

### పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్

### వర్ధంతి సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యారంగంలో మనువాద భావాజానికి వ్యతిరేకంగా పోరాడు దామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో ఉస్మానియా క్రాంతి ధార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి, పోరాడిన విప్లవ, విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి, క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడని తెలిపారు. సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జ్ రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు ఆయన హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని అమరత్వాన్ని స్మరించుకుంటూ,జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, సభ్యులు శశి కుమార్, సిద్ధార్థ, వంశీ, అనిల్ లు పాల్గొన్నారు.

## కన్నయ్య ఆత్మహత్యకు కారకులైన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని వేమనపల్లి మండలం మంగేనపల్లి గ్రామంలో ఆదివాసి యువకుడు నాయిని కన్నయ్య ఆత్మహత్యకు కారణమైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగేనపల్లి గ్రామాన్ని సందర్శించి, కన్నయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగేనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ పెత్తందారుల వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని, మృతునికి భార్య, 9 సంవత్సరాల కుమారుడు కలరని తెలిపారు. కన్నయ్య కు తెలియకుండా వారు సీలింగ్ పట్టా భూమిని అక్రమ పద్ధతిలో పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఈ గ్రామంలో ఆదివాసీ లతో వారు పనులు చేయించుకొని, కూలి డబ్బులు ఇవ్వకుండా, ఆదివాసీలను గుడుంబా, మద్యం పోసి త్రాగుబోతులుగా మార్చుకోవడం జరుగుతు ందన్నారు. వేమనపల్లి మండలంలో కొంతమంది పెత్తందారులు ప్రత్యేక ప్రభుత్వాన్ని నడిపిస్తూ, వారి కన్నుసన్నలోనే అన్ని శాఖల అధికారులను, ఎమ్మెల్యేను అదుపులో ఉంచుకున్నారన్నారు. వీరి పెత్తనంతో ఆదివాసీల, దళితుల జీవితాలు బుగ్గి పాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి, చలో కలెక్టరేట్ ను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొడెంకి చందు, జిల్లా కమిటీ సభ్యులు సామల ఉమారాణి, ఏఐఏడబ్ల్యూయు జిల్లా అధ్యక్షుడు మునిమాడుగుల బ్రహ్మయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్మా పున్నం, బాగాల రాజన్న, జిల్లా నాయకులు మారమల మల్లీశ్వరి, సిడం సమ్మక్క, ఐద్వా నాయకులు బోయిరే రమాదేవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చిర్రకుంట గ్రామంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో భక్తులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య సీనియర్ నాయకులు కామెర బాలయ్య, అత్తి పోచయ్య, మెండే మహేందర్, ఐడపు రమేష్, దుర్గం సుధాకర్, రాంటెంకి తిరుపతి, బొలిశెట్టి సాయి లు పాల్గొన్నారు.




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఖిల్లా ప్రాంగణంలో కలిగి ఉన్న శ్రీ సీతారామాంజనేయ, సహిత సంతోషిమాత దేవాలయం ఖిల్లా భువనగిరి సకల గుణాభిరాముడు శ్రీరాముడి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, తాడూరు ఆంజనేయులు , రామాంజనేయులు, బలరాములు ఆలయ చైర్మన్ సురేష్ ఆలయ ధర్మకర్తలు , దిడ్డికాడి భగత్ తదితరులు టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ వైభోగం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పట్టణం, మండలంలోని పలు దేవాలయలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయం,యాపల్ రామాలయం,3వ జోన్ రామాలయం, పాలచెట్టు పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం,మార్కెట్ ప్రాంతంలోని సాయి బాబా,హనుమాన్ దేవాలయం, పాత బస్టాండ్ అభయాంజనేయ స్వామి ఆలయం, తదితర వైష్ణవ ఆలయాలలో వైభవోపేతంగా సీతారాముల వివాహ వేడుకలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయసుందరంగా అలంకరించారు. ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని,ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించి, సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ, ఐపిఎస్, డిఐజి పట్టణంలోని పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయం సమీపంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈకార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషిచేసి, బిజెపి సత్తా చాటుతామని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమార స్వామి, మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ లు తెలిపారు. ఆదివారం అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి ఆవిష్కరించగా, మండలంలోని చిర్రకుంట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపిలో పనిచేసే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ సీనియర్ నాయకులు డివి దీక్షితులు, జిల్లా నాయకులు మల్యాల రాజమల్లు, కట్ల తిరుపతి, రొడ్డ మోహన్, మండల నాయకులు బొట్ల భూపతి, రంగు శ్రీనివాస్, కోలేటి శివ, కె వినయ్, సప్పిడి నరేష్, పారపల్లి శ్రీనివాస్, పిల్లి శంకర్, ఎస్ శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు దేవరనేని సంజీవరావు, మాజీ ఉపసర్పంచ్ కర్రె రాజయ్య, ఎనగందుల రాజయ్య, దుర్గం మల్లేష్, ఎనగందుల చిరంజీవి, ముకుంద రెడ్డి, కందూరి రాజయ్య, మండే పోచయ్య, కొప్పు తిరుపతి, నామసాని శేఖర్, సిద్దం శ్రీనివాస్, పయ్యావుల రాజ్ కుమార్, ఉదయ్, దుర్గం శ్యామ్ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
07-04-2025


# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం సీఐ జగదీష్

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇబ్రహీం పట్నం మండలం రాయపోల్ గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఇబ్రహీంపట్నం సిఐ జగదీష్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ జగదీష్ మాట్లాడుతూ సీతారామచంద్రుడి దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ప్రశాంత వాతావరణంలో శ్రీరామనవమి వేడుకలను వైభవంగా జరుపుతున్నందుకు ఆలయ కమిటీ నిర్వాహకులను అభినందించారు. గ్రామ ప్రజలతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు దొండ విష్ణు రెడ్డి,గంగిరెడ్డి జ్యోతి రెడ్డి, అచ్చన శ్రీశైలం ఉత్సవ కమిటీ చైర్మన్ పాశం నర్సింహ్మా గౌడ్, బీజేపీ నాయకులు దొండ రమణ రెడ్డి,గంగనమోని సతీష్, రావుల మల్లేష్, మరియు గౌడ సంఘం ఉపాధ్యక్షులు నల్ల రమేష్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి..!

పుచ్చకాయల దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని తమ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పుచ్చకాయల దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో దేవేందర్ మాట్లాడుతూ చిన్నగూడూరు మండల కేంద్రంలోని సర్వే నబర్ 3ఇ 4ఎలో గల 35 గుంటల భూమిని చిన్న గూడూరు కు చెందిన మన్నె ప్రదీప్ చంద్ర వద్ద 2023లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు. నేను స్థానికంగా లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన నీలం శంకరయ్య తమ అనుమతి లేకుండా తమ స్థలంలో రెవెన్యూ అధికారులు నిర్ణయించిన హద్దులను తొలగించి ఇంటి నిర్మాణం చేపట్టడంతో స్థానిక తహసిల్దార్, గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసి తమ స్థలం దగ్గరికి వెళ్ళగా తమపై దాడి చేసి కులం పేరుతో దూషించారని వివరించారు. అధికారులు స్పందించి విచారణ జరిపి అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీరామ మందిరాలు...

## కన్నుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో, గల శ్రీరామ మందిరాల వద్ద భక్తులు కిటకిటలాడారు. ఉదయం నాలుగు గంటల నుండి స్వామివారికి అభిషేకాలు ప్రారంభమయ్యాయి .మధ్యాహ్నం శ్రీరామనవమి వేడుకల సందర్భంగా సీతారాముల కళ్యాణం చేపట్టి ,భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ చేశారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. కాషాయం జండాలతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. గ్రామాలు, పట్టణాలు ,మండలాలు, వీధి,వాడ ,అన్ని కాషాయ వర్ణంతో నిండిపోయాయి. సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.





## ఘనంగా శ్రీరామనవమి శోభాయాత్రలు

శ్రీరామనవమి సందర్భంగా వీధి వీధి ,వాడ వాడ, శ్రీరామనవమి శోభాయాత్రలను ఘనంగా నిర్వహించారు .భక్తి డీజే పాటలతో నృత్యాలు చేస్తూ, ఆనందంలో భక్తి నినాదాలతో శోభాయాత్రలు కొనసాగాయి .బైక్ ర్యాలీ సైతం చేపట్టారు. రామనామ స్మరణతో వీధివాడ మారు ముగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతి, యువకులు, మహిళలు, అందరూ పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ రామాంజనేయ స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

# ఉగ్గంపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

## వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి రెడ్యా నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ వేడుకలకు డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ హాజరై పూజలు నిర్వహించారు. కళ్యాణ వేడుకలకు పెద్దలుగా భర్తపురం వెంకట మల్లేష్ దంపతులు పీటలపై కూర్చొని పూ జలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించగా వేద పండితులు సీతారాముల పెళ్లి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ భర్త పురం ఉదయమ్మ కొముెల్లి,సర్పంచ్ పూలమ్మ మల్లేశం, డియస్ రామ్ సింగ్ నాయక్, ఎండి ఆయూబ్ పాషా, సత్య నారాయణ, అంబరీష, బొల్లం శివయ్య, గంగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీత రాముల కళ్యాణాన్ని భక్తుల మధ్య పూజారి శ్రీనివాస్ శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి పులకించి పోయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషలతో ఉండాలని, రైతులు, ప్రజలు, పిల్ల పాపలతో సుఖ సంతోషలతో ఉండాలని, లోక కళ్యాణర్థం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలో శ్రీ నామ నవమి సందర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగించారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న హనుమాన్ ఆలయం నుండి ఉత్సవా విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధరించిన స్వాములు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సీతారాముల కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిహర కాలనీలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి పులకించిపోయారు. అనంతరం భక్తులకు కాలనీవాసులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో కాలనీలోని మహిళలు పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, చిన్న రాజు, మధుసూదన్ రావు, వజీర్ శ్యామ్ రావు, కుమ్మరి రాములు మహిళలు, పాల్గొన్నారు.

# హన్మాజిపేట్‌లో అపశృతి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

బాన్సువాడ మండలంలోని హన్మాజిపేట్ గ్రామం లో అపశృతి చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తితే.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని హన్మాజిపేట్ గ్రామం లో సాక్షాత్తు శ్రీ సీతారాముల కళ్యాణం నాడు, శ్రీరామ నవమి పండగ రోజున హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని దుండగులు హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని స్థానికులు తెలిపారు. ఆ దుండగులు ఎవరు అనేది వారి ఆచూకీ తెలియ రాలేదని చెప్పారు. గ్రామస్తులందరూ తండోప తండాలుగా ధ్వంసం చేయబడిన హనుమాన్ విగ్రహాన్ని చూసేందుకు జనాలు తరిలి వచ్చారు. ఆ దుండగుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలందరూ మండల పోలీస్ అధికారులకు కోరారు.

# గాంధారిలో ఘనంగా శ్రీ రాముని శోభాయాత్ర

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలో శ్రీరాముని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీ రామనవమి పురస్కరించుకొని శ్రీరాముని శోభయాత్ర తీయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, పోలీస్ సిబ్బంది,యువకులు,తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీరామ నవమి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీ రామాలయం, బాన్సువాడ రూరల్ మండలం దేశాయిపేట రామాలయం, కొల్లూరు రామాలయం, తిర్మలాపూర్ రామాలయం, బీర్కూరు మండల కేంద్రంలోని రామాలయం స్వగ్రామం పోచారం రామాలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణంలో సతీమణి పుష్ప తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి .శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణంలో పోచారం శంభు రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి , బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# బాన్సువాడలో ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ పార్టీ కార్యాలయంలో ఈరోజు అనగా ఆదివారం నాడు బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో బిజెపి జెండా ఎగరడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది.నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్ పార్టీ సెకండ్ సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వె%ళ%్ళుతూ చఅంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే, కోట్లలాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణంగా..పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికీ "పార్టీ ఆవిర్భావ దినోత్సవ"శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ ,మాజీ అసెంబ్లీ కన్వీన ర్ చీదర్ సాయిలు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి ,బునపురం విఠల్ రెడ్డి ,కొనల గంగారెడ్డి, చిరంజీవి ,పాశం భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ ,అశ్విన్ ,భూమేష్ ,సాయి, సిద్దార్థ ,రామకృష్ణ ,కొండని గంగారం, శంకర్ ,సిద్ది బాలరాజ్, సుధాకర్, గుడుగుట్ల అనిల్, సాయి రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన శాసన సభ్యులు మదన్మోహన్ రావు



టైమ్స్ అఫ్ వార్త-గాంధారి

మండల కేంద్రంలోని తిప్పారం తాండ గ్రామపంచాయతీలో గల శ్రీ శ్రీ కోదండరామ చంద్రస్వామి ఆలయ నిర్మాణాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సందర్శించారు. ఆలయ అభివృద్ధికి నిధులను సమకూర్చే విధంగా కృషి చేస్తున్నామని అలాగే తాండలో ఉన్న నీటి సమస్యను మిషన్ భగీరథ ద్వార శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సభ్యులు తూర్పు రాజులు, సంతోష్ ముకుంద్ రావు గ్రామ పెద్దలు బిషన్ లాల్, గంగారాం తాన్ సింగ్, హీరా లాల్ మాజి సర్పంచ్ సుందరి గ్రామ ప్రజలు, మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (07-04-2025).MaDK_times of varha main (13-2).qxd 4/7/2025 5:53 AM Page 8



## పిట్లం రామాలయం గుడిలో కళ్యాణ మహోత్సవం

### శ్రీరాముడికి కల్యాణోత్సవానికి వస్త్రాలు సమర్పణ

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



శ్రీ శ్రీశ్రీ జగద్గురువు విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి సంచాలితం అయ్యప్ప స్వామి ఆలయం నుండి శ్రీరామ నవమి సందర్భంగా హంపీ పీఠాధిపతి అనుమతితో ఆదివారం సాయిబాబ డోలహరణం సందర్భంగా వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీరాముడి కళ్యాణోత్సవం సందర్భంగా రామాలయంలో గల శ్రీరాముడి విగ్రహాలకు ఆలయప్ప ఆలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు జగదీష్,ఆలయ శాశ్వత అధ్యక్షుడు ఈశ్వర్ దయాళ్ రెడ్డి,నారాయణ రెడ్డి,శశిధర్,వెంకట్ రెడ్డి,భజరంగ్ దళ్ సభ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు,హిందూ బందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నసుల్లాబాద్‌లో ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసరులాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 45వ పతాక ఆవిష్కరణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు మండల్ ఇన్చార్జ్ దొరబాబు , మండల అధ్యక్షులు సున్నం సాయిలు ,మండల ప్రధాన కార్యదర్శి మేకల రామన్న యాదవ్, మండల ఉపాధ్యక్షులు అనుసూరి శ్రీనివాస్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు యాదగిరి గౌడ్, ఎస్టి మోర్చా శ్రీనివాస్ ,యువ మోర్చా అధ్యక్షులు మహేష్ ,శక్తి కేంద్రం ఇంచార్జ్ గంగాధర్ గుప్తా, బూత్ అధ్యక్షులు కంది పెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, టి .పవన్ మనూర్, సాయిలు, సాయి కృష్ణ, నాయకులు కొప్పుల సాయిలు, ఉల్లేంగ పరువయ్య ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మాల సంఘం నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివ నగర్ మండలంలో ని పద్మాజి వాడి గ్రామంలో ఆదివారం మాల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిండ్ల రాజయ్య, కోశాధికారి మామి%శీ%డ్ల మోహన్, కార్యదర్శి మామిండ్ల శివరాజు, కార్యవర్గ సభ్యులు లింగం, మామిళ్ల చిన్న సాయిలు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సంఘసభ్యులు పాల్గొన్నారు.

## నేడు గాంధారిలో కుస్తీ పోటీలు

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలో నేడు శ్రీరామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నేడు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీరామ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రీరామనవమి మరుసటి రోజున ప్రతి సంవత్సరం నిర్వహించి నట్టుగానే ఈ సంవత్సరం కూడా కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మల్ల యోధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శ్రీ హరిహర మార్కండేయ దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి పులకించి పోయారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమానినిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీహరిహర మార్కండేయ దేవాలయం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవము,అన్నదాన కార్యక్రమం తో పాటు ఊరేగింపునిర్వహించారు.



## తిప్పరం తాండ కోదండ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని తిప్పారంతాండలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామచంద్రస్వామి ఆలయా నిర్మాణానికి తమ వంతు సహాయంగా మహాదేవపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు 5100 /- విరాళం గా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అలాగే వారి కుటుంబాలకు రామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ 1980లో ఆవిర్భవించి నేటికీ 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జె%శీ%డాను ఆవిష్కరించి పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరుసగా మూడుసార్ల దేశాన్ని పాలిస్తూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ప్రపంచ దేశాలే భారత వైపు చూసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు వెళుతుందన్నారు. ప్రపంచంలోనే మెజార్టీ సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. పెండింగ్లో ఉన్న ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, రామ మందిరం నిర్మాణం, వక్ఫ బోర్డు నరేంద్ర మోడీ నాయకత్వంలో పరిష్కరించబడ్డాయి అన్నారు. మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీకి దేశం కోసం సైనికుల్లా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, విట్టల్, చంద్రం, గోపి, చక్రం, భాస్కర్, హారిక, ప్రవీణ్, సురేష్, రమేష్, కొండల్, మల్లేష్, జనార్ధన్ దీపక్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిక్కనూర్‌లో బిజెపి ఆవిర్భావ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎల్లవేళలా దేశ ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తుందని, అలాగే ప్రజలు అవసరాలను తెలుసుకొని వారి సమస్యలు పరిక్షించడానికి భవిష్యత్తు తరాలు బాటలు వేస్తుందని చెప్పారు. దానికి నిదర్శనమే ప్రధాని నరేంద్ర మోడీ రేషన్ షాపుల ద్వారా గరీబ్ కళ్యాణ్ అన్న యోజనపథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి 5 కిలోలు ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి తిరుమలేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బస్వారెడ్డి, రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు జైపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్, సుధాకర్, రంజిత్, కుమ్మరి నరేందర్, మల్లారెడ్డి, నవీన్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా తిప్పాపూర్ గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అధ్యక్షుడు వంగేటి నర్సారెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పైడి రాజశేఖర్, జిల్లా నాయకులు బసవ రెడ్డి, గణేష్ రెడ్డి, కొండ సాయిలు, వసంత రెడ్డి, ప్రేమ్ గౌడ్, మా దరి రాజు, బోయిన వెంకట్, తాటిపల్లి వెంకట్, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ యాదవ్, భూపాల్ రెడ్డి, భరత్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో శ్రీ మద్దూరి శ్రీకాంత్ యాదవ్ కళాబృందం చేబగ్గు కథ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో మద్దూరి శ్రీకాంత్ యాదవ్ కళాబృందం చే ఒగ్గు కథక నిర్వహించడం జరిగింది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు శ్రీరామ సేవాసమితి సభ్యులుతెలిపారు.

## కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు బలంగా వినిపించండి

మొదటి పేజీ తరువాయి)..



కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది. ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

## సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

మొదటి పేజీ తరువాయి)..

రాజనీతి శాస్త్రం అధ్యయనానికి డిగ్రీలో చేరినప్పటికీ దాన్ని పూర్తి చేయలేదు. ఆ తర్వాత అదే విభాగానికి జాతీయ అధ్యక్షుడు అయ్యారు. పార్టీ యువజన విభాగం డివైఎఫ్ఐలో పనిచేశారు. 1986 నుంచి 1998 వరకూ సిపిఎం రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థులను, యువతను సమీకరించి జైలుశిక్ష కూడా అనుభవించారు. 2006లో కేరళలోని కుందర నుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2006 నుంచి 2011 వరకూ వివిఎస్ అచ్యుతానందన్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 2011లో తిరిగి కుందర నియోజకవర్గం నుంచే గెలుపొందారు. 2012 నుంచి సిపిఎం పొలిట్ బ్యూరోలో కొనసాగుతున్నారు. కాగా, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కొల్లాం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కాగా ఎంఏ బేబీకి భార్య, కుమారుడు ఉన్నారు.

## పోతంగల్ కలాన్‌లో ఘనంగా శ్రీ రాముని శోభాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి





గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్‌లో శ్రీరాముని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రామనవమి పురస్కరించుకొని శ్రీరాముని శోభయాత్ర తీయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఆదివారం సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు పనుల ప్రారంభించడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బిక్కనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, కాంగ్రెస్ నాయకులు బాగా రెడ్డి, సురేందర్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్ వెంకటేశ్వర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బల్యాల సుదర్శన్, పిల్లి సంతోష్, పుట్ట బాలు, విటల్ రెడ్డి, తిప్పని ఇస్తారి, నటలింగం, ఆకుల నర్సింలు, చిన్నోల నరసింహులు, మంగలి బాబు, చెట్కూరి దుర్గయ్య, మరియు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999